జూన్ 2012

# దర్శనమ్

ఆధ్యాత్మిక వార్తామాసపత్రిక

రూ. 20/-



## చారిత్రికం 'అతిరాత్రం'



# గౌరీ దశకమ్



లీలాలబ్ధ స్థాపిత లుప్తా ఖిల లోకాం
లోకాతీతై ర్యోగిభిర న్తశ్చిర మృగ్యామ్
బాలాదిత్య శ్రేణి సమాన ద్యుతి పుంజాం
గౌరీ మమ్బా మమ్బురుహాక్షీ మహమీడే 1

ప్రత్యాహార ధ్యాన సమాధిస్థితి భాజాం
నిత్యం చిత్తే నిర్వృతి కాష్ఠాం కలయన్తీమ్
సత్యజ్ఞానానన్దమయీం తాం తనురూపాం
గౌరీ మమ్బా మమ్బురుహాక్షీ మహమీడే 2

చన్ద్రా పీడా నన్దిత మన్దస్మిత వక్త్రాం
చన్ద్రా పీడా లంకృత నీలాలక భారామ్
ఇన్ద్రోపేన్ద్రా ద్యర్చిత పాదామ్బుజ యుగ్మాం
గౌరీ మమ్బా మమ్బురుహాక్షీ మహమీడే 3

ఆదిక్షాన్తా మక్షరమూర్త్యా విలసన్తీం
భూతే భూతే భూతకదమ్బ ప్రసవిత్రీమ్
శబ్ద బ్రహ్మానన్దమయీం తాం తటిదాభాం
గౌరీ మమ్బా మమ్బురుహాక్షీ మహమీడే 4

మూలాధారా దుత్థిత వీధ్యా విధిరన్ధ్రం
సౌరం చాన్ద్రం వ్యాప్య విహార జ్వలితాంగీమ్
యే యం సూక్ష్మా త్సూక్ష్మతను స్తాం సుఖరూపాం
గౌరీ మమ్బా మమ్బురుహాక్షీ మహమీడే 5

నిత్య శ్శుద్ధో నిష్కల ఏకో జగదీశః
సాక్షి యస్యా స్సర్వ విధౌ సంహరణేచ
విశ్వత్రాణ క్రీడన లోలాం శివపత్నీం
గౌరీ మమ్బా మమ్బురుహాక్షీ మహమీడే 6

యస్యాః కుక్షౌ లీన మఖండం జగదండం
భూయో భూయః ప్రాదురభూ దుత్థిత వ
పత్యాసార్థం తాం రజతాద్రౌ విహరన్తీం
గౌరీ మమ్బా మమ్బురుహాక్షీ మహమీడే 7

యస్యా మోతం ప్రోత మశేషం మణిమాలా
సూత్రే యద్వ త్కాపి చరం చాప్య చరంచ
తా మధ్యాత్మ జ్ఞాన పదవ్యా గమనీయాం
గౌరీ మమ్బా మమ్బురుహాక్షీ మహమీడే 8

నానాకారై శ్శక్తికదంబై ర్భువనాని
వ్యాప్య స్వైరం క్రీడతి యేయం స్వయ మేకా
కల్యాణీం తాం కల్పలతా మానతిభాజాం
గౌరీ మమ్బా మమ్బురుహాక్షీ మహమీడే 9

ఆశాపాశ క్లేశవినాశం విదధానాం
పాదాంభోజ ధ్యానపరాణాం పురుషాణామ్
ఈశా మీశార్ధాంగహరాం తా మభిరామాం
గౌరీ మమ్బా మమ్బురుహాక్షీ మహమీడే 10

ప్రాతః కాలే భావవిశుద్ధః ప్రణిధానా
ద్భక్త్యా నిత్యం జల్పతి గౌరీదశకం యః
వాచాం సిద్ధిం సంపద మగ్ర్యాం శివభక్తిం
తస్యావశ్యం పర్వతపుత్రీ విదధాత్రి ॥ 11

శ్రీ శంకరాచార్య విరచితా

# దర్శనమ్

ఆధ్యాత్మిక వార్తా మాస పత్రిక

జూన్ - 2012

సంపుటి-8 విడిప్రతి: రూ.20/- సంచిక-9

పేజీలు 68

ఎస్ఆర్ఎస్ పబ్లికేషన్స్ ప్రచురణ



గౌరవ సంపాదకులు
**యాయవరం చంద్రశేఖరశర్మ**
**ఆర్.వి.వి. కృష్ణారావు**
ప్రధాన సంపాదకులు
**మరుమాముల రాజమౌళిశర్మ**
సంస్థాపకులు
**మరుమాముల వెంకటరమణశర్మ**
ప్రచురణకర్త, సంపాదకులు
**మరుమాముల రుక్మిణి**
సంపాదక మండలి
**మరుమాముల దత్తాత్రేయశర్మ**
**డా. పూర్ణప్రజ్ఞా భారతి**
**అష్టకాల రామ్మోహన్**
**ఆకెళ్ల విభీషణ శర్మ**
**బాచంపల్లి సంతోష్‌కుమార్‌శాస్త్రి**
**మరుమాముల రామచంద్రమూర్తి**
**ఆదరాసుపల్లి శశిధర్**
**ప్రసాదవర్మ కాముబుషి**
సబ్ ఎడిటర్
**రామలక్ష్మీ సుబ్రహ్మణ్యం**
గ్రాఫిక్ డిజైనర్
**కంటె సంతోష్‌కుమార్**
ముఖచిత్రం
**సునీతావాసు**
లీగల్ అడ్వయిజర్
**గోపాలకృష్ణ కళానిధి**



ప్రచురణ కార్యాలయం
**దర్శనమ్**
ఆధ్యాత్మిక వార్తా మాసపత్రిక
ఇం.నెం. 29-105/4/1, శ్రీరామ సిద్ధాంతి భవనం
న్యూ విద్యానగర్, నేరేడ్‌మెట్, సికింద్రాబాద్-56
ఫోన్, ఫ్యాక్స్: 040-27220401, 9441015469
**e-mail: editordarshanam@gmail.com**
**d_darshanam@yahoo.co.in**


మార్కెటింగ్: పి.ఆర్. మార్కెటింగ్, 040-27612041

దర్శనం దర్శనారామ దర్శనం సమదర్శనం
దర్శనం లోక వృత్తాంతాదర్శ దర్శి న్యపేక్షితమ్ ॥
దర్శనాం తర్ముఖ స్పర్శి సద్విమర్శావమర్శనం
దర్శన ప్రతిభూస్థానం జీయాత్ సర్వ నిదర్శనమ్ ॥

\- అష్టకాల నరసింహరామశర్మ

## ఈ సంచికలో....


చారిత్రికం... అతిరాత్రం ... 7
\- ప్రసాదవర్మ కాముబుషి

'అద్భుతాలతో అబ్బురపరచిన అతిరాత్రం' ... 9
\- మరుమాముల వెంకటరమణ శర్మ

'సమష్టి కృషితో సాకారం' ... 20
\- వనం జ్వాలా నరసింహారావు

ఏరువాక పున్నమి విశిష్టత ... 22
\- పీసపాటి నాగేశ్వరశర్మ

శ్రీమద్దేవీ భాగవతం ... 24
\- ప్రణవ పీఠాధిపతి...

ఓం నమః శ్రీ నారసింహాయ ... 26
\- కీ.శే. భండారు పర్వతాల రావు

శ్రీవేంకటేశ్వర విలాసం ... 29
\- వద్దిపర్తి పద్మాకర్

వ్యాసభాగవతం ... 31
\- వేమూరి వేంకటేశ్వరశర్మ

సద్గురు విజయసాయి చరిత్ర ... 36
\- కుంటముక్కల లక్ష్మీనారాయణ

రామాయణం ... 39
\- వనం జ్వాలా నరసింహారావు

శ్రీఏకాదశీ వ్రతమహాత్మ్యం ... 42
\- గౌరీభట్ల విట్ఠలశర్మ

పంచతంత్ర కథామంజరి ... 44
\- అయాచితం నటేశ్వరశర్మ

జగద్గురు ఉపదేశామృతం ... 53

ఎన్టీఆర్ దృష్టిలో మూడు నేరాలు ... ... 58
\- పివిఆర్‌కె ప్రసాద్

సాగర ఘోష ... 61
\- గరికిపాటి నరసింహారావు

# తిరుమల పవిత్రతకు భంగం

పరమపవిత్రమైన తిరుమల కొండ కారుహారన్ల రొదతో, రాజకీయ నినాదాలతో కలుషితమైంది. తిరుపతి ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా జగన్ తిరుమలకు వచ్చారు. టిటిడి నిబంధనల ప్రకారం శ్రీవారిని దర్శించుకోవాలనుకునే ఇతర మతస్తులు- వేంకటేశ్వరస్వామి పట్ల భక్తి విశ్వాసాలున్నట్లు రిజిస్టర్‌లో సంతకం చెయ్యాలి. ఎంతటి వివిఐపికైనా మినహాయింపు లేదు. వై.ఎస్. కుటుంబం క్రిస్టియన్స్ అన్న సంగతి తెలిసిందే. టిటిడి సిబ్బంది రిజిస్టర్‌లో డిక్లరేషన్ తీసుకోవడానికి ప్రయత్నిస్తే జగన్ నిరాకరించాడు. మరుసటి రోజు మళ్ళీ ప్రయత్నించినా, చివరగా ఆలయం లోపలి రంగనాయకుల మండపంలో ప్రయత్నించినా జగన్ సంతకం చేయలేదు.

గతంలో వచ్చినప్పుడు చెయ్యలేదు కనుక ఇప్పుడూ చెయ్యనన్నది జగన్ వాదన. ఒకసారి తప్పుచేసి శిక్ష పడకపోవడం రెండవసారి అదే తప్పు చెయ్యడానికి అర్హతగా మారుతుందా? జగన్ అనుచరగణం స్థాయిలోనే టిటిడి అధికారులు కూడా అత్యుత్సాహం ప్రదర్శించారు. ఏకంగా 60 ప్రోటోకాల్ పాసులు ఇచ్చారు. ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రుల స్థాయివారు వచ్చినా వారితో పాటు ఐదుగురికి మాత్రమే ఈ పాసులు ఇస్తారు. 60 మంది లోపలికి వెళ్ళడంతో తోపులాట, గందరగోళం చోటుచేసుకుంది. మన రాజకీయ నాయకులు, వారి అనుచరగణాల క్రమశిక్షణ, పౌర బాధ్యతల సంగతి తెలిసిందే కదా! పైగా నైవేద్యం గంట కొట్టక ముందే లోపలికి వచ్చారో, ఎవరు గేటు తీశారో తెలియదంటున్నారు టిటిడి అధికారులు. రెండు గంటలలోపే బయటకు వచ్చేశారు. మహద్వారం వద్ద జై జగన్ నినాదాలు చేశారు. ఈ తతంగమంతా మాజీ టిటిడి బోర్డు అధ్యక్షులు భూమన కరుణాకరరెడ్డి సమక్షంలో జరగడం గమనార్హం. పైగా డిక్లరేషన్ ఎందుకివ్వాలి, 2009లో అవసరం లేనిది ఇప్పుడెందుకు, సోనియా వచ్చినప్పుడు ఇచ్చారా? అంటూ పిడివాదం చేశారు. మాజీ అధ్యక్షుడై ఉండీ తిరుమల ఆలయ సాంప్రదాయాల పట్ల చూపే గౌరవం ఇదేనా?

ఇదే జగన్ అన్యమత ఆరాధనా స్థలాలకు వెళ్ళినప్పుడు ఇలా ప్రవర్తించగలరా? ఆ మతాల వారు ఊరుకుంటారా అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న.

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన హిందూ ఆలయంలోనే నిర్లజ్జగా అపచారం చేశారు. హిందూ మనోభావాలు దెబ్బతీసి, అవమానకరంగా ప్రవర్తించారు. తిరుమలలో రాజకీయ కార్యకలాపాల నిషేధం ఉన్నా, దైవదర్శనాన్ని కూడా ఉప ఎన్నికల ప్రచారానికి వాడుకునే నీచానికి దిగజారాడు జగన్. రాజశేఖరరెడ్డి సహితం తిరుమల పవిత్రతను మంటగలుపుతూ ఏడుకొండల స్వామిని ఏక కొండకే పరిమితం చేసి, నాలుగు కొండల్ని పర్యాటక కేంద్రాలుగా మార్చాలని ఒక జి.వో ఇచ్చారు. మిగిలిన రెండు కొండలు వై.ఎస్. అల్లుడు అనిల్‌కుమార్ క్రైస్తవ మత కార్యక్రమాలు, మతమార్పిడులకు కేంద్రంగా చేసుకునే పథకం ఒకటి చాపకింద నీరులా ఉండేది. తిరుమల పరిరక్షణ కమిటీ పెద్దయెత్తున నిరసనలు, ఆందోళనలు చేయడంతో ఆ జి.ఓ ఉపసంహరించుకున్నారు.

ఇంత జరిగినా ముఖ్యమంత్రి కిరణ్‌గాని, దేవాదాయ శాఖ మంత్రి రామచంద్రయ్యగాని జగన్‌పై చర్య తీసుకుంటామని అనలేదింతవరకు. టిటిడి కార్యనిర్వహణాధికారిగారు ఏం జరిగిందో విచారణ జరిపిస్తానని, డిక్లరేషన్ ఇవ్వకుండా వెళితే ఎలా స్పందించాలో టిటిడి నిబంధనలు అధ్యయనం చెయ్యాలని అంటూ నిర్వీర్య ప్రకటనలతో తప్పించుకుంటున్నారు. గతంలో వైఎస్ హయాంలో అంటించుకున్న అవినీతి బురద ఇటువంటి చర్యలతో పోతుందని ఆశపడుతున్నారా?

ఆలయ పవిత్రత కాపాడడంలో రాజకీయ నాయకులు, అధికారుల ప్రవర్తన అనుచితం, అభ్యంతరకరం. ప్రజల క్రోధాగ్ని కూర్చున్న కుర్చీకంటుకుంటే గాని చలనం రాదా?

రాళ్ళురప్పలు, మండపాల గురించి ఎలుగెత్తే జీయరు స్వాములు, మఠాధిపతులు ఇంత జరిగినా నోరుమెదపరెందుకని?

దేవుడా వీరేమి చేస్తున్నారో వీరికి తెలియదు వీరందరినీ క్షమించు దేవా... అని సరిపెట్టుకోవాలా?

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=865**

*** * ***

**Read other issues of Darshnam Magazine@**

**http://kinige.com/kbrowse.php?via=author&id=139**